# జోరుగా ప్లేస్‌మెంట్లు

సాక్షి, బెంగళూరు: కరోనా సమయంలో కూడా వంద శాతం ప్లేస్‌మెంట్లు సాధించినట్లు నగరంలోని సీఎంఆర్ యూనివర్సిటీ తెలిపింది. ఒక్కొక్కరికి సగటున రూ. 4.34 లక్షల వార్షిక వేతన ప్యాకేజీ లభించినట్లు పేర్కొంది. ఎంబీఏ విద్యార్థి కేకే సుబ్బయ్యకు గరిష్టంగా రూ.7 లక్షల వార్షిక ప్యాకేజీ దక్కింది. మరో నలుగురు రూ.6 లక్షల ప్యాకేజీ అందుకున్నారు.